నేడు రంపచోడవరంలో ముఖ్యమంత్రి పర్యటన

రంపచోడవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం పోలవరం జిల్లా రంపచోడవరంలో పర్యటిస్తున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల మైదానంలో జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పీటీఎం)కు సీఎంతో పాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు.

గురువారం రాత్రి కార్యకర్తలతో కరచాలనం చేస్తున్న మంత్రి లోకేశ్

☛ సీఎం ఉదయం 10.20 నుంచి 11.32 గంటల వరకు 'మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొంటారు. 11.35 నుంచి మధ్యాహ్నం 1.17 వరకు ప్రజావేదికలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1.20 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 1.45 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఐ.పోలవరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారు. సీఎం పర్యటన ఏర్పాట్లను గురువారం రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా, కలెక్టర్ దినేష్ కుమార్ తదితరులు పరిశీలించారు.



☛ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్ గురువారం రాత్రి రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పలువురు స్వీయచిత్రాలు దిగేందుకు, కరచాలనం చేసేందుకు ఉత్సాహం చూపారు. అనంతరం మంత్రి రోడ్డుమార్గంలో రంపచోడవరం బయలుదేరి వెళ్లారు.

పిల్లల భవితకు భరోసా

పాఠశాలల్లో పీటీఎం నేడు

కాకినాడ నగరం, గండేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వరుసగా నాలుగోసారి గురువారం మెగా పీటీఎం 4.0 (తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం) నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలను పంపించింది. ప్రతి పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.

● ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహిస్తారు. పాఠశాల ప్రగతి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, బడుల్లో సౌకర్యాలు, నిధుల వినియోగం, తదితర అంశాలపై చర్చిస్తారు.

● మధ్యాహ్నం ఒంటి గంటకు పిల్లలతో కలిసి బడుల్లోనే సహపంక్తి భోజనాలు చేస్తారు. తరువాత సాయంత్రం వరకు పిల్లలకు, తల్లిదండ్రులకు వేర్వేరుగా రకరకాల పోటీలను నిర్వహిస్తారు. విజేతలకు బహుమతులు ఇస్తారు.

● తల్లిదండ్రుల చరవాణుల్లో లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తారు.

● పాఠశాలల అభివృద్ధికి దాతల వివరాలను సేకరిస్తారు. ఇందుకోసం పూర్వ విద్యార్థులను సైతం సమావేశాలకు ఆహ్వానించాలని అధికారులు సూచించారు.

అన్నమ్మఘాటీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఫొటోఫ్రేమ్ వద్ద విద్యార్థుల సందడి

'పది' విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

పీటీఎం అనంతరం పది విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధతపై ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చిస్తారు. విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా వారిని ఏ,బీ,సీ గ్రేడ్లుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు.

జిల్లాలో బడుల వివరాలు ఇలా..

ప్రాథమిక పాఠశాలలు:	1,038
విద్యార్థులు:	42,017
ప్రాథమికోన్నత పాఠశాలలు:	46
విద్యార్థులు:	3,217
ఉన్నత పాఠశాలలు:	264
విద్యార్థులు:	79,426

అసౌకర్యాలకు తావు లేకుండా ఏర్పాట్లు

జిల్లా వ్యాప్తంగా ఒకే షెడ్యూలులో కార్యక్రమాలను నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసినట్లు డీఈవో పి. రమేష్ తెలిపారు. సమావేశాల్లో చర్చించేందుకు తల్లిదండ్రులకు అవకాశం కల్పించాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎటువంటి అసౌకర్యాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అంతులేని ఖర్చులు.. అడ్డగోలు బిల్లులు

● పల్లెల నిధులు ఏటా రూ.20 కోట్లు పక్కదారి
● సర్పంచులు, కార్యదర్శుల మేత

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, కిర్లంపూడి

నిఘా

పంచాయతీల ప్రగతికి వినియోగించాల్సిన నిధులను పాలకవర్గాలు పక్కదారి పట్టించాయి. నిబంధనలు పక్కనపెట్టి ఇష్టానుసారం ఖర్చుచేశాయి. సర్పంచులు, కార్యదర్శులు కుమ్మక్కయి కాకి లెక్కలతో ఖజానా ఖాళీ చేశారు. గద్దె దిగిపోవడానికి ముందు అడ్డగోలుగా బిల్లులు పెట్టేశారు. అంతకుముందు వైకాపా హయాంలోనూ దోపిడీకి అడ్డేలేకుండా పోయింది. కాకినాడ జిల్లాలో పంచాయతీల నిధులు ఏటా రూ.20 కోట్లకు పైగా గోల్‌మాల్ జరిగినట్లు ఆడిట్‌లో బయటపడింది. గత మూడేళ్లలో రూ.62.79 కోట్ల ఖర్చులకు లెక్కలే లేవంటే అక్రమాలు ఊహించుకోవచ్చు.

● కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను టైడ్, అన్ టైడ్, ఇతర గ్రాంట్ల రూపంలో ఏటా జనాభా ఆధారంగా పంచాయతీలకు ఇస్తుంది.

● కాకినాడ జిల్లాలో 385 పంచాయతీలకు ఏడాదికి 4 విడతల్లో రూ.120 కోట్లు వస్తున్నాయి. వీటికి అదనంగా ఇంటి పన్ను, వ్యాపారాలకు ఇచ్చే లైసెన్స్‌లు, ఆక్రమణలపై రుసుములు, లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు, చేపల చెరువు వేలం పాటలు, భూముల క్రయ, విక్రయాల ద్వారా పన్నేతర ఆదాయం సమకూరుతుంది. వీటిని పంచాయతీలు ఖర్చు చేసుకోవడానికి స్వేచ్ఛ ఉన్నా విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలి. కొన్నిచోట్ల చూపించిన అసాధారణ ఖర్చులు ముక్కున వేలేసుకునేలా చేశాయి.

ఏడాది	ఆడిట్ అభ్యంతరాలు	విలువ (రూ.కోట్లలో)
2022-23	10,295	20.49
2023-24	11,961	21.83
2024-25	13,937	20.40

అంతా అసాధారణమే

✦ పారిశుధ్యం, వీధి దీపాలకు కలిపి 30 శాతం ఖర్చుచేయాల్సి ఉంటే సర్పంచులు 60-70 శాతం చూపిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో వారి పదవీకాలం పూర్తయింది. అంతకుముందు మూడు నెలల ఖర్చులు చూసి జిల్లాలో 61 పంచాయతీలకు తాఖీదులు జారీచేశారు.

✦ ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో మార్చి నుంచి జూన్ వరకు తాగునీటి సరఫరాకు రూ.4.24 లక్షలు ఖర్చు చేశారట. ఎలక్ట్రికల్, ప్రజారోగ్య సామగ్రి, స్టేషనరీ, సిబ్బంది జీతం పేరిట మొత్తం 3 నెలల్లో రూ.9.96 లక్షలను ధర్మవరంలో చూపించారు.

మూడు నెలల్లో ఇంత వ్యయమా..

✦ సామర్లకోట మండలం పనసపాడు పంచాయతీలో మూడు నెలల్లో ఆరుసార్లు పారిశుధ్య సామగ్రి, నాలుగుసార్లు ఎలక్ట్రికల్ విడి భాగాల పేరుతో రూ.3.55 లక్షలు ఖర్చు చూపించేశారు.

✦ కాకినాడ గ్రామీణ మండలం వలసపాకలలో వీధి దీపాలు, బ్లీచింగ్, సున్నం, ప్రజారోగ్య పరికరాల కోసం మూడు నెలల్లో రూ.6.24 లక్షలు వెచ్చించారట. డీఎల్‌పీవో కారు అద్దె కూడా పంచాయతీ నుంచే చెల్లించడం విశేషం. తమ్మవరంలో మూడు నెలల్లో బ్లీచింగ్, సున్నం కోసం రూ.2.08 లక్షలు ఖర్చయినట్లు లెక్క చూపారు.

పంచాయతీకి వచ్చే ఆదాయంలో ఖర్చులు ఇలా ఉండాలి..

అంశం	ఖర్చు శాతం
సిబ్బంది వేతనాలు	30
పారిశుధ్యం, ప్రజారోగ్యం	15
వీధి దీపాలు	15
రోడ్లు, డ్రెయిన్లు	20
రక్షిత మంచినీటి సరఫరా	15
ఇతర ఖర్చులు	5

లోపల యాతన బయట ఆక్రమణ

న్యూస్‌టుడే, కొత్తపల్లి

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం కొత్తపల్లి పరిధిలోని గోదావరి కాలువ శివారు ఆయకట్టు అయిదు గ్రామాలకు చెందిన వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనికి ఆధారమైన చెరువులోకి గోదావరి, ఏలేరు జలాలు చేరితేనే చుట్టూఉన్న ఆరు తూముల నుంచి పంట కాలువల ద్వారా నీరు పొలాలకు చేరుతుంది. 120 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువులో పుష్కలంగా నీరు నిల్వఉంటే రెండు పంటలకు కొరత ఉండదు. కానీ 20 ఏళ్లుగా చెరువు అభివృద్ధికి నోచుకోకపోవడంతో నారు మడులకే నీరందని పరిస్థితి నెలకొంది. చెరువంతా పూడికతో మూసుకుపోయి అస్తవ్యస్తంగా మారింది. బాగు చేయించాలని రైతన్నలు మొరపెట్టుకుంటున్నా పట్టించుకునేవారే కరవయ్యారు. ఇప్పటికే చెరువు చుట్టూ గట్టు భాగం ఆక్రమణలకుగురై అక్రమ కట్టడాలు వెలిశాయి. అయినప్పటికీ చర్యలు కరవు.

కొత్తపల్లిలో అస్తవ్యస్తంగా ఉన్న గోదావరి శివారు ఆయకట్టు

ఈనాడు రిపోర్టర్ ఆంధ్రప్రదేశ్

బీటలుతీస్తున్న నారుమడులు

చెరువు నుంచి వచ్చే సాగునీటిపై ఆధారపడి రైతులు ఇటీవల నారు పోసుకున్నారు. ప్రస్తుతం నీరులేక మడులు బీటలు తీసి నారు ఎండిపోతోంది. మోటార్లతో తడుపుకొందామన్నా.. ప్రస్తుతం నీరు అందడం లేదని రైతులు వాపోతున్నారు. సాగునీటికోసం ఆకాశం, పంట కాలువలవైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.

రైతులపై అదనపు భారం

కొత్తపల్లి, వాకతిప్ప, కుతుకుడుమిల్లి, ఉప్పాడ, సుబ్బంపేట గ్రామాల పరిధిలో పంట భూములకు ఈ ఆయకట్టు నుంచి వచ్చే నీరే ఆధారం కావడంతో ఏటా రైతన్నలే సొంత ఖర్చు భరించి కూలీలతో పూడిక తీయించుకుంటారు. దీంతో ఒక్కో రైతుపై అదనంగా రూ.5 వేల వరకు భారం పడుతుంది. ఈ ఏడాది కూడా రెండు రోజులుగా పూడికతీత ఆరంభించారు.

ప్రభుత్వ స్థలంలో బోరు అమ్మేస్తున్నారు నీరు

సామర్లకోట-ఉండూరు రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయం పక్కన ప్రభుత్వ స్థలంలో, ఉండూరు రైల్వేగేటు సమీపంలో రోడ్డు పక్కన అనధికారికంగా బోర్లు వేశారు. వాటి ద్వారా నీటిని తోడేస్తూ వ్యాపార అవసరాలకు అమ్మేందుకు ఇతర ప్రాంతాలకు ట్యాంకర్లతో తరలిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లో కొన్నేళ్లుగా నీటి వ్యాపారం జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్వాహకులకు నాయకుల అండదండలు ఉండడంతో చర్యలకు వెనకాడుతున్నారనే విమర్శలున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా ఒకదాని వెనక మరో ట్యాంకరు నిలుపుతుండడంతో వాహనదారులు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తహసీల్దార్ చంద్రశేఖర రెడ్డిని వివరణ కోరగా బోర్లను పరిశీలించాలని భూగర్భజలశాఖ అధికారులకు లేఖ రాశామని, స్థలాన్ని పరిశీలిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సామర్లకోట గ్రామీణం

రోడ్డు పక్క బోరు నుంచి ట్యాంకర్లలోకి నీరు నింపుతూ..

పరిశీలన

కాకినాడలో ఇన్‌కాయిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

ఈనాడు, దిల్లీ: కాకినాడలో జాతీయ సముద్ర సాంకేతిక సంస్థ (ఎన్ఐఓటీ), ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఇన్‌కాయిస్) ప్రాంతీయ కేంద్రాల్లో ఏదో ఒకదాన్ని ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కోరారు. ఈ మేరకు దిల్లీలో ఆయన గురువారం కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి జితేంద్రసింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 'కాకినాడలో జేఎన్‌టీయూ, ఫిషింగ్ హార్బర్, హోప్ ఐలాండ్, గోదావరి డెల్టా ప్రాంతాలున్నాయి. సముద్ర పరిశోధన, సాంకేతికత అభివృద్ధికి ఈ ప్రాంతం అనుకూలం. ఇన్‌కాయిస్ కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల తీరంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేయడానికి, స్థానికులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అవకాశం ఉంటుంది' అని సతీష్ పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ సానా సతీష్

బుస కొట్టదోయి.. ఇది బొమ్మిడాయి..

కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల వలలకు పలు రకాల పసందైన చేపలు చిక్కాయి. వాటిని గురువారం స్థానిక కుంభాభిషేకం చేపల రేవుకు తరలించి విక్రయించారు. అందులో బొమ్మిడాయిల్లో ఒక రకమైన నల్లపాము చేపలు ఉన్నాయి. సుమారు 4 నుంచి 6 అడుగుల పొడవున, అచ్చు పాముల మాదిరిగా ఉన్న వీటిని మత్స్యప్రియులు ఆసక్తిగా తిలకించారు. పొడవాటి తోక సొర(హనుమంత్ సొర) చేపలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చేపలు అప్పుడప్పుడు వలలకు చిక్కుతాయని మత్స్యకారులు తెలిపారు.

కాసులు కురిపిస్తున్న టూనా

టూనా చేపలు మత్స్యకారులకు కాసులు కురిపిస్తున్నాయి. సాధారణంగా ఇవి 5 నుంచి 10 కేజీల బరువు ఉటాయి. ఒక్కోసారి 20 కేజీలకు పైగా బరువు గలవి దొరకడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీటికి ఇతర రాష్ట్రాల్లో మంచి గిరాకీ ఉంది. స్థానికంగా ఉండే కొందరు వ్యాపారులు కొనుగోలు చేసి కేరళ, కోల్‌కతా తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

వలస ఓటర్ల సంఖ్య 73,651

నేటితో 'సర్' గడువు పూర్తి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ, డిజిటైజేషన్‌కు శుక్రవారం ఒక్కరోజే గడువు ఉంది. గతనెల 15 నుంచి ఈనెల 14 వరకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 16,50,811 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలు అందజేశారు. వీటిలో 1,96,327 పత్రాలు తిరిగి బీఎల్‌వోలకు చేరలేదు. వీటిలో వలస ఓటర్లు 73,651 మంది, మృతులు 66,409, డూప్లికేట్ ఓటర్లు 56,267 మంది ఉన్నట్లు గుర్తించారు. మరణించిన, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు ఖాయమయ్యింది. వలస ఓటర్ల విషయంలోనే ఇంకా వెతుకులాట కొనసాగుతోంది. సర్ తొలివిడత గడువు ముగిసే నాటికి వలస ఓటర్లు 1,08,914 మంది ఉండగా, ఈ నెల 24 వరకు అవకాశం ఇవ్వడంతో 35,263 మంది సద్వినియోగం చేసుకున్నారు. పది రోజుల వ్యవధిలో 1,640 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బీఎల్‌వోలు ప్రత్యేక దృష్టిసారించడంతో 35,263 మంది తిరిగి ఎన్యూమరేషన్ పత్రాలు ఇవ్వడంతో డిజిటైజేషన్ చేశారు. ఇక ఒక్కరోజే గడువు ఉన్న నేపథ్యంలో ఊరెళ్లిన వారు, ఇతర ప్రాంతాల్లో స్థానచలనం చెందిన వారు శుక్రవారం సాయంత్రంలోగా పత్రాలు బీఎల్‌వోలకు అందజేస్తే.. డిజిటైజేషన్ చేసే అవకాశం ఉంటుంది.

● వలస ఓటర్లు నియోజకవర్గాల వారీగా.. తునిలో 5,466, ప్రత్తిపాడులో 4,629, పిఠాపురంలో 4,372, కాకినాడ గ్రామీణంలో 25,380, పెద్దాపురంలో 5,409, కాకినాడ నగరంలో 23,958, జగ్గంపేటలో 4,437 మంది ఉన్నారు. ● కాకినాడ నగరంలో డూప్లికేట్ ఓట్లు 18,860 ఉండగా, తునిలో 6,188, ప్రత్తిపాడులో 5,333, పిఠాపురంలో 6,309, కాకినాడ గ్రామీణంలో 7,705, పెద్దాపురంలో 7,224, జగ్గంపేటలో 4,648 ఉన్నాయి.

● ఓటర్ల జాబితాలో తప్పులను దిద్దుబాటు చేస్తున్నారు. ఈనెల 14 నాటికి 2,94,000 మంది ఓటర్ల వివరాల్లో తప్పులు ఉండగా, ఈనెల 23 నాటికి ఈ సంఖ్య 93,567కు తగ్గింది. శుక్రవారం సాయంత్రానికి ఈ సంఖ్య మరింత తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

● మృతులు, డూప్లికేట్, వలస ఓట్లను ఈనెల 31న ప్రచురించనున్న ముసాయిదా జాబితా నుంచి తొలగిస్తారు. వలస ఓటర్లకు మాత్రం మళ్లీ ఫారం-6 ద్వారా ఓటు హక్కు పొందే వెసులుబాటు ఇవ్వనున్నారు. ఈ నెల 31 నుంచి ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. దీనిలో ఓటు హక్కు లేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే తొలగింపునకు ఫారం-7, ఓటు బదిలీ, చిరునామా మార్పునకు ఫారం-8 ద్వారా అవకాశం కల్పిస్తారు.

ఆషాఢం సారె.. ఆరగించవమ్మా..

పిఠాపురం మండలం విరవ గ్రామానికి చెందిన శ్రీపద్మావతి శ్రీవారి సేవాసంఘం భక్తులు పదోశక్తి పీఠం పురుహూతిక అమ్మవారికి గురువారం ఆషాఢం సారె సమర్పించారు. ఏటా ఈ మాసంలో మహిళలు భక్తిశ్రద్ధలతో సారె సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు, గ్రామం నుంచి నడుచుకుంటూ 300 మంది సారె తీసుకొచ్చారు. రాజగోపురం వద్ద ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్, సిబ్బంది వారికి ఆహ్వానం పలికారు. అనంతరం వారంతా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

నీ ప్రయాణం మరెంతోమందికి ఆదర్శం

శక్తిశాట్‌కు ఎంపికైన బాలికకు పవన్‌కల్యాణ్ అభినందన

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కందుల జెస్సీ మిషన్ శక్తిశాట్‌కు ఎంపికైంది. ఈ ప్రాజెక్టుకు దేశం నుంచి మొత్తం 21 మంది ఎంపికవ్వగా ఆంధ్రప్రదేశ్ నుంచి జెస్సీ ఒక్కరే ఎంపికైంది. ఈ సందర్భంగా ఆమెను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల నుంచి ఎంపికై అంతరిక్ష పరిశోధనల దిశగా జెస్సీ సాగిస్తున్న ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. సంకల్పం, క్రమశిక్షణ, కృషి ఉంటే ఎలాంటి కలనైనా సాకారం చేసుకోవచ్చని నిరూపించిందన్నారు. పిల్లలకు, యువతకు ఆమె ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జెస్సీ విజయం మరెందరో విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రం, ఆవిష్కరణలు, అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇస్రో ద్వారా దేశానికి సేవ చేయాలనే తన లక్ష్యం నెరవేరాలని పవన్‌కల్యాణ్ ఆకాంక్షించారు.

అన్నవరం ఆలయంలో వరుణ యాగానికి ఏర్పాట్లు

అన్నవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రధానాలయాల్లో వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకాలు నిర్వహించాలని దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఆదేశాలతో అన్నవరం ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో చేపట్టే కార్యక్రమంపై వైదిక బృందంతో ఈవో చక్రధర రావు గురువారం సమావేశం నిర్వహించారు. మూడు రోజులు నిర్వహించే యాగానికి తేదీలను ఖరారు చేయాలని కోరారు. ✤ అన్నవరం సత్యనారాయణ స్వామిని ఇండియన్ కోస్ట్‌గార్డు ప్లాగ్ అధికారులు యోగిందర్ ఢాకా, సీడీ మహాపాత్రలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
ROSARB ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102, ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 0883-2490509, ఇమెయిల్ : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన అనుబంధం IV-A ((రూల్ 6(2) & 8(6) చూడగలరు))

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి -వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతాలు యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు నదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత/లు / తనఖాదారు/హామీదారు/లు/తనఖా చేసిన ఆస్తులు, బకాయిలు/ రిజర్వు ధర/ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం మొదలగు వివరముల దిగువ తెలుపబడినవి.

1 **ఋణగ్రహీత/లు /హామీదారు/ తనఖాదారు/లు:** 1) శ్రీ చొడిశెట్టి గిరీష్ (రుణగ్రహీత) తండ్రి: వెంకటరావు, డోర్ నెం.6-6-35, వార్డు నెం.22, ఆచంట వారి వీధి, పాతబజార్ మెయిన్ రోడ్, తుని, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533401. 2) శ్రీమతి చొడిశెట్టి ప్రతిభ (సహ-రుణగ్రహీత), భర్త: శ్రీ చొడిశెట్టి గిరీష్, డోర్ నెం. 6-6-35, వార్డు నెం.22, ఆచంట వారి వీధి, పాతబజార్ మెయిన్ రోడ్, తుని, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533401.
మొత్తం బకాయి: రూ.60,06,019.14 పై. + తేది.13-09-2024 నుండి వడ్డీ + చట్టపరమైన / ఇతర బ్యాంక్ ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: తూర్పుగోదావరి జిల్లా, తుని సబ్-రిజిస్ట్రార్ పరిధి, తుని మండలం, తుని టౌన్, పాతబజార్ వీధి ఏరియా, మీర్జా వారి దొడ్డి, మండపాటి వారి వీధిలోని సర్వే నంబరు 268/2 లో గల డోర్ నంబరు 6-13-16 గల ఇంటి ప్రదేశమునకు పడమర వైపున ఉన్న 478.37 చదరపు గజములు లేదా 399.90 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన నివాస ఖాళీ స్థలము. **హద్దులు: తూర్పు:** గొల్లా అపర్నాజీ గారి ఇల్లు మరియు స్థలము మరియు ఇతరుల ఇల్లు, **దక్షిణం:** శతాపతి ప్రసాద్ గారి ఖాళీ స్థలము, **పడమర:** గెడ్డామారి వెంకటరావు గారి స్థలము మరియు ఇల్లు, కాంపౌండ్ గోడ, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు.
పైన పేర్కొన్న హద్దులలో 478.47 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని ఈజ్‌మెంట్ హక్కులు, ఉమ్మడి దారులు మొదలైనవాటితో సహా.
స్వాధీనం యొక్క స్థితి: భౌతికంగా
రిజర్వు ధర: రూ.82,43,000/- ధరావతు : రూ.8,25,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ.20,000/-

ఈ వేలం తేది & సమయం : 12-08-2026, సమయం : మధ్యాహ్నం గం. 02-00 ల నుండి సాయంత్రం గం.06-00 ల వరకు వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 11-08-2026, ఉదయం గం.11.00 ల నుండి మధ్యాహ్నం గం.03.00 ల వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ : https://bankofbaroda.bank.in/e-auction మరియు https://baanknet.com లింక్‌ను చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం.: 75699 61199 నందు సంప్రదించగలరు.

తేది : 23-07-2026, ప్రదేశం : రాజమండ్రి
సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !
SAM Department, Circle Office Visakhapatnam
ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, 8వ అంతస్తు, డి.నెం. 9-1-45/2/9/1, విఐపి రోడ్డు, సిబిఎమ్ కాంపౌండ్, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర). E Mail: covizagsam@pnb.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్